## ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్బ్స్, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

**96665 56646**



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నిజామాబాద్ కామారెడ్డి

గురువారం, జనవరి 29, 2026 పేజీలు: 5


# నిర్ణయాత్మక శక్తిగా మహిళా ఓటర్లు

- బిసి మహిళకు చైర్మన్ పీఠం
-మొత్తం ఓటర్లు 99313
- 49 వార్డులు,152 పోలింగ్ కేంద్రాలు
-అత్యధిక ఓటర్లు మహిళలే 50,907
-పురుషులు 48,389 - ట్రాన్స్ జెండర్లు 17





**కామారెడ్డి ఆర్ సి జనవరి 28(ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లాలో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి. చరిత్రపుటల్ని సరికొత్తగా లిఖించడంలో స్త్రీ పాత్ర ప్రత్యేకం. రాజకీయాల్లో సైతం కొత్త ఉరవడిని సృష్టిస్తున్న మహిళలు. బీసీ మహిళకు రిజర్వ్ అయిన చైర్మన్ పీఠం. మున్సిపాలిటీ ఎన్నికలతో జిల్లా కొత్త శోభను సంతరించుకుంది. మాజీలు సైతం తాజాగా బరిలో దిగారు. ఎవరు ఓడిన, ఎవరు గెలిచినా" అభివృద్ధే లక్ష్యంగా" జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని ఆశిద్దాం.

# జిల్లాకే అయ్యవారిపల్లె ఆదర్శం..

- రాజకీయాల్లో నూతన ఒరవడిని సృష్టిస్తున్న సర్పంచ్
-పదవులకు అతీతంగా ప్రజాసేవ - వరాల జల్లు కురిపిస్తున్న జాల సత్యం
- షబ్బీర్ అలీ చూపిన సేవా మార్గంలో



2 లో

# జాగో భిక్కనూర్

- ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే
- ఉపాధి కల్పనలు కావాలి
రసాయన పరిశ్రమలు కాదు
-మండలంలోని యువత పాత్ర కీలకం
- భావితరాలకు వ్యవసాయాన్ని వరంగా ఇద్దాం

2 లో




## నామినేషన్ ప్రక్రియను సమర్థవంతంగా

# నిర్వహించాలి

– సాధారణ పరిశీలకులు డి. ప్రశాంత్ రెడ్డి



**కామారెడ్డి ప్రతినిధి జనవరి 28. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ ఏర్పాట్లను సాధారణ పరిశీలకులు డి. ప్రశాంత్ రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నామినేషన్ల ప్రక్రియను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. నామినేషన్లు స్వీకరించే సమయంలో అభ్యర్థులు ఏయే ధ్రువీకరణ పత్రాలు జత చేయాలో స్పష్టంగా

-మిగతా 2లో..

# జిల్లాకే అయ్యవారిపల్లె ఆదర్శం

కామారెడ్డి (ఆర్ సి) భిక్కనూరు,జనవరి 28 (ప్రజాజ్యోతి)
గ్రామపంచాయతీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా , రాజకీయాలకు, పదవులకు అతీతంగా తన రాజకీయ గురువు షబ్బీర్ అలీ అడుగుజాడల్లో, సేవే లక్ష్యంగా తనదైన ప్రత్యేకతను చాటుకుంటున్న కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం అయ్యవారిపల్లి గ్రామ సర్పంచ్ జాల సత్యం. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా సర్పంచ్ పదవితో సంబంధం లేకుండా తాను జీవించి ఉన్నంతకాలం నూతనంగా వివాహ చేసుకున్న జంటకు తులం నర వెండి, 50 కిలోల సన్న బియ్యం. గ్రామంలో ఏ వ్యక్తి చనిపోయిన అంత్యక్రియలకు2500/- ఆర్థిక సహాయం. అదేవిధంగా ఆర్థికంగా చితికిలబడిపోయి ఉన్నా నిరుపేద కుటుంబాల్లో కొందరికి తన సొంత డబ్బుతో 9 మందికి ఒక్కొక్కరికి1000/- చొప్పున కొత్త పింఛన్లు అమలు అయ్యేవరకు ఇస్తానన్న హామీ మేరకు జనవరి నెల నుండి ఇస్తున్నాడు. గణతంత్ర



దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీల బహుమతులకు గాను సర్పంచ్ జాల సత్యం 2500/- ఉపసర్పంచ్ స్వామి స్వామి2500/- ఇచ్చి విద్యార్థుల్లోని ప్రతిభను ప్రోత్సహించడం జరిగింది. చెప్పింది కొంత చేసింది కొండంత అన్న చందంగా జాల సత్యం పాలన ఉందని, తన గురువైన షబ్బీర్ అలీ, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పల్లెలే ప్రగతికి పట్టుకొమ్మలన్న మాటను నిజం చేస్తున్నాడని షబ్బీర్ అలీ అభినందించాడు.

# జాగో భిక్కనూర్

కామారెడ్డి (ఆర్ సి) జనవరి 28 బిక్కనూరు (ప్రజాజ్యోతి)
రాష్ట్రంలో ఎక్కడ పరిశ్రమ స్థాపించడం జరిగిన జనావాసాలకు 100 కిలోమీటర్ల దూరంలో నిర్మించాలనేది అప్పటి ప్రభుత్వం ఇచ్చిన జీవోలో పేర్కొనడం జరిగింది. కానీ ప్రస్తుతం ఉన్న అధికారులు వాటిని తుంగలో తొక్కి జనావాసాలకు మధ్యలో, పచ్చని పంట పొలాలను ఆక్రమించి ఫార్మా కంపెనీలు పెడుతుంటే చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం. కామారెడ్డి జిల్లా బిక్కనూరు గ్రామ శివారులలో సుమారుగా 15 సంవత్సరాల క్రితం చిన్న పరిశ్రమ అని రైతులను నుండి భూమిని కొనుగోలు చేసి పూర్తి రసాయనాల పరిశ్రమగా ప్రస్తుతం నడుపుతున్నారు. నాలుగు బ్లాక్ లతో మొదలైన ఎమ్మెస్ అండ్ ఫార్మా కంపెనీ 16 బ్లాకులుగా విస్తరించడం వెనక అధికారుల అండదండలు ఎంత ఉన్నాయో అర్థం అవుతుంది.దీని నుండి వెలువడే వాయు కాలుష్యంతో మండలంలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఊపిరితిత్తుల వ్యాధుల భారిన పడుతుండడం ఒక ఎత్తు అయితే,ఇది చాలదన్నట్టు కొత్తగా ఫ్యూజన్ ఫార్మా కంపెనీ కి అనుమతులు ఎలా ఇచ్చారు అనేది మరో ప్రశ్న. మండలమంతా ఏకతాటి పైకి వచ్చి మాకు రసాయన పరిశ్రమలు వద్ద మొర్రో అంటే వినకుండా పనులు నడవడం ఏంటి అని





కంచర్ల గ్రామానికి చెందిన సంతోష్ కుమార్, మహేందర్ యాదవ్ లు పరిశ్రమ యాజమాన్యాన్ని నిలదిస్తున్నారు. వారు మాట్లాడుతూ... మండలంలోని రైతులు, యువత ఇకనైనా మేల్కొని జేఏసీ ఏర్పాటు చేసుకుని, పరిశ్రమలను ఇక్కడి నుండి తొలగించే వరకు అవిశ్రమ పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు. లేని పక్షంలో మరో పాష మైలారం, బాచుపల్లి, బొల్లారం లాంటి విషపు కోరల్లో భిక్కనూరు అల్లాడిపోతుందని వారు హెచ్చరించారు.

# క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్ పోటీలు

**- మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకట్రాంరెడ్డి**

ఎల్లారెడ్డి, జనవరి - 28 (ప్రజా జ్యోతి ) క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్ క్రీడాపోటీలను ప్రభుత్వం నిర్వహిస్తోందని ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి, ఎంపీడీవో తాహెరా బేగం అన్నారు. ఎల్లారెడ్డి మండలంలోని మాచాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో బుధవారం మండల స్థాయి సీఎం కప్ క్రీడాపోటీలను వారు ప్రారంభించారు. ఈ సంద ర్భంగా చైర్పర్సన్ రజిత వెంకట్ రామిరెడ్డి మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడాకారులను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోందన్నారు. గత ప్రభుత్వం క్రీడలను పూర్తిగా విస్మరించిందన్నారు. క్రీడలకు, క్రీడాకారులకు నిలయమైన ఎల్లారెడ్డి ఎంతో



మంది క్రీడల ద్వారా ఉద్యోగ అవశాశాలు పొందారన్నా రు. తెలంగాణ రాష్ట్రస్థాయి వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీలను త్వరలో నే నిర్వహిస్తామని ప్రకటించారు. అంతకు ముందు ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకున్నా రు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి, ఎంపీడీవో తహేర బేగం, ఎంపీ ఓ ప్రకాష్, మాచాపూర్ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచ్లు, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ స్థలంలో అక్రమ నిర్మాణంపై ఎంపీడీవోకు ఫిర్యాదు

నాగిరెడ్డిపేట్, జనవరి28(ప్రజాజ్యోతి):
నాగిరెడ్డిపేట్ మండలంలోని జప్తి జానకంపల్లి గ్రామంలో గల పంచాయతీకి సంబంధించిన స్థలంను ఆక్రమించుకొని అక్రమంగా చేపడుతున్న ఇంటి నిర్మాణం నిలిపివేయాలని బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ కు ఉపసర్పంచ్ తో పాటు పాలక వర్గ సభ్యులు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. గ్రామంలో పంచాయతీకి సంబంధించిన 0.02 గుంటల స్థలంను ఆక్రమించుకొని గ్రామానికి చెందిన జోడు దుర్గయ్య ఇంటి నిర్మాణం చేపడుతున్నాడని, ఈ స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టవద్దని గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసిన సర్పంచ్ అండతో ఇంటిని నిర్మిస్తున్నాడని, ఈ స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టకుండా చర్యలు తీసుకోని కలం అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాల్ రాజు,పాలకవర్గ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## నామినేషన్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి

తెలియజేయాలని, ఏవైనా సందేహాలు తలెత్తినట్లయితే వెంటనే పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు.
ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాల వివరాలను పరిశీలించారు.
మొదటి నామినేషన్ కేంద్రం రెవెన్యూ సెక్షన్‌లో ఏర్పాటు చేయగా, అక్కడ 1 నుండి 15 వార్డుల నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.
రెండవ నామినేషన్ కేంద్రం కౌన్సిల్ మీటింగ్ హాల్‌లో ఏర్పాటు చేయగా, అక్కడ 16 నుండి 45 వార్డుల నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.
మూడవ నామినేషన్ కేంద్రాన్ని అకౌంట్స్ సెక్షన్‌లో ఏర్పాటు చేసి, అక్కడ 46 నుండి 49 వార్డుల నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.
అలాగే అన్ని నామినేషన్ కేంద్రాలలో సీసీ కెమెరాలు, డిజిటల్ వాచ్‌లు ఏర్పాటు చేయడంతో పాటు పోలీస్ బందోబస్తును పకడ్బందీగా ఏర్పాటు చేసినట్లు పరిశీలకులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓ వీణ, తహసిల్దార్ జనార్ధన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్షరమే ఆయుధమని అర ఎకరా "భూమి దానం"

-- నిరక్షరాస్యతను రూపుమాపుటకై వేసిన అడుగులు
-- విద్య ఉన్న చోటే అభివృద్ధి
-- గ్రామంలోని విద్యార్థుల పాలిట వరం



కామారెడ్డి (ఆర్ సి) బిక్కనూరు, జనవరి 28 (ప్రజాజ్యోతి)
భావితరాల భవిష్యత్తును మార్చేది కేవలం "విద్య"మాత్రమే అని గ్రహించి, ఎవరూ చేయలేని సాహసోపేతమైన త్యాగాన్ని కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన జాంగారి భూపాల్ రెడ్డి దంపతులు చేశారు. ఎంత చేసినా కొంత మిగిలే ఉంటుంది అనుకున్నాడో ఏమో, స్వలాభాన్ని ఆశించకుండా భావితరాల భవిష్యత్తుకు బాటలు వేయాలన్న దృఢ సంకల్పంతో, తన సొంత అరఎకరా భూమిని రేపటి తరానికి పాఠశాలగా మార్చి బహుమతిగా ఇచ్చాడు. ఆ రోజు ఆయనకు తెలియదు అది భూమి మాత్రమే కాదు, రేపటి తరాల తలరాతను మార్చే గుడి అని, తరాలకు తరగని వరాన్ని కానుకగా ఇచ్చాడు. ఎంతోమంది పేద విద్యార్థిని, విద్యార్థుల హృదయాల్లో చెరిగిపోని ముద్రని సంపాదించుకున్నారు. ఇంత గొప్ప బృహత్కార్యానికి నడుం బిగించిన జాంగారి భూపాల్ రెడ్డి దంపతులని గ్రామస్తులు,విద్యావేత్తలు, మేధావులు, ప్రజాప్రతినిధులు, హృదయపూర్వకంగా అభినందిస్తున్నారు. విద్యతోనే వ్యక్తి మనుగడ అని గ్రహించి" భూ దానం" చేసిన జాంగారి దంపతులకు "ప్రజాజ్యోతి" ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది.

# తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో కళజాత బృంద ప్రదర్శన

నాగిరెడ్డిపేట్,జనవరి29(ప్రజాజ్యోతి):
కామారెడ్డి జిల్లా కలెక్టర్,డిపిఆర్ఓ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి కామారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని ఆటపాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.అలాగే గంజాయి, డ్రగ్స్, మత్తుమందులపై అవగాహనతో పాటు ఇతర అంశాలను ఆటపాటల ద్వారా వివరించారు.ఈ కార్యక్రమంలో కళాకారులు రమేష్ రావు,మహేందర్,నాగరాజు,సవిత,లక్ష్మినారాయణ,రాము,తిరుపతి,కాశీరాం,ఎ ాశెట్టి నరేష్,శిల్ప తదితరులు పాల్గొన్నారు.



# రేపు గర్గుల్‌లో సీఎం కప్ 2025-26 మండల స్థాయి క్రీడా టోర్నమెంట్

**జూకామారెడ్డి రూరల్ జనవరి 28 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం గర్గుల్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఉదయం 9:30 గంటలకు జడ్పీహెచ్‌ఎస్‌లో ప్రారంభంకామారెడ్డి రూరల్ మండలంలోని యువ క్రీడాకారుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్--2025--26 మండల స్థాయి క్రీడా టోర్నమెంట్ రేపు జనవరి 29, 2026 (గురువారం) నాడు ఉదయం 9:30 గంటలకు జడ్పీ హైస్కూల్, గర్గుల్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

ఈ టోర్నమెంట్‌కు కామారెడ్డి రూరల్ మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొననున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత యువతలో క్రీడలపై ఆసక్తిని పెంచడం, దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసి జిల్లా, రాష్ట్ర స్థాయిలకు పంపించడమే సీఎం కప్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు పేర్కొన్నారు.

మండల స్థాయి పోటీల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ తదితర క్రీడా విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నారు. ప్రతి క్రీడా విభాగంలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను తదుపరి దశ అయిన జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. దీంతో గ్రామీణ యువతలో సీఎం కప్‌పై ప్రత్యేక ఉత్సాహం నెలకొంది.

పోటీల్లో పాల్గొనదలచిన క్రీడాకారులందరూ తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసిన రిసీప్ట్, వయస్సు నిర్ధారణకు సంబంధించిన సర్టిఫికెట్, చిరునామా ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని హాజరుకావాలని నిర్వాహకులు సూచించారు. అవసరమైన పత్రాలు సమర్పించిన వారికే పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా నోముల మధుసూదన్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్, జడ్పీహెచ్‌ఎస్ గర్గుల్ మాట్లాడుతూ---

"సీఎం కప్ పోటీలు యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు ఆరోగ్యకర జీవనానికి దోహదపడతాయి. క్రీడాకారులు అందరూ సమయపాలన పాటించి ఉదయం నిర్ణీత సమయానికి హాజరై పోటీలను విజయవంతం చేయాలి" అని కోరారు. ఈ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు పాఠశాల సిబ్బంది, క్రీడా ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సేవకులు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు

# ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**సదాశివనగర్ జనవరి 28 (ప్రజాజ్యోతి)**

సదాశినగర్ ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ రాజిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆరవ తరగతిలో ప్రవేశం పొందే విద్యార్థులు 28 జనవరి 2026 నుండి 28 ఫిబ్రవరి 2026 వరకు అప్లికేషన్ చేసుకోవాలని అన్నారు. అప్లికేషన్ చేసుకోవడానికి కావలసిన అర్హత ధ్రువీకరణ పత్రాలు ప్రస్తుతం ఐదవ తరగతి చదువుతూ ఉండాలి. ప్రస్తుతం చదువుతున్న పాఠశాల నుంచి ఒక బోనాఫైడ్, ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో మరియు ఓసి విద్యార్థులకు 200 రూపాయలు, బిసి, ఎస్సి, ఎస్టి, దివ్యాంగులు, మరియు ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు కు 125 రూపాయలు చెల్లించాలి. దరఖాస్తు ఆన్లైన్ ద్వారా చేసుకోవాలి. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి వెబ్సైట్ వివరాలు "స్త్రఎర్.వశ్రీఖఅస్త్రుఙఖ.స్త్రశీజ.ఱఅ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి దరఖాస్తు చేసుకోవడానికి కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు మరియు దివ్యాంగ విద్యార్థులకు సదరం సర్టిఫికెట్ అవసరం ఏడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ప్రవేశం పొందగోరు విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఖాళీలను బట్టి మెరిట్ మార్కుల ఆధారంగా ఖాళీ సీట్లను నింపడం జరుగుతుంది. ప్రవేశ పరీక్ష హాల్ టికెట్లను 9 ఏప్రిల్ 2026 నుండి డౌన్లోడ్ చేసుకోవాలి.




ప్రవేశ పరీక్ష ఆరవ తరగతి విద్యార్థులకు 19 ఏప్రిల్ 2026 రోజున ఉదయం 10 నుంచి 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుంది. ఏడవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం రెండు నుంచి నాలుగు గంటల వరకు 19 ఏప్రిల్ 26 రోజున నిర్వహించడం జరుగుతుంది. కావున అర్హత గల విద్యార్థులందరూ తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాల్సిందిగ కోరారు

# మండల స్థాయి సమావేశం నిర్వహణ

**రాజంపేట, జనవరి 28 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల కేంద్రంలో బుధవారం మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, కాంట్రాక్టర్ ద్వారా ఇంద్రమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టనున్న లబ్ధిదారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా తాగునీటి సరఫరా ఏర్పాట్లు, కాంట్రాక్టర్ ద్వారా ఇంద్రమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, ప్రతి శుక్రవారం వాటరింగ్ డే, డ్రై డే పాటింపు, గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, ప్రతి గ్రామ పంచాయతీకి 200 మంది ఉపాధి హామీ కూలీలను పని చేయించడం, నర్సరీల పెంపకం, అలాగే 2025 సిఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు జనవరి 29, 30 తేదీల్లో రాజంపేట జెడ్పీహెచ్ఎస్ (బాలుర) పాఠశాలలో నిర్వహణపై చర్చించారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి అపర్ణ, ఎంపీడీవో, డిప్యూటీ ఈఈ (హౌసింగ్), ఏఈ (హౌసింగ్), మిషన్ భగీరథ ఏఈలు, మండలంలోని సర్పంచులు, ఇంద్రమ్మ ఇళ్ల కాంట్రాక్ట్ సూపర్వైజర్, పంచాయతీ కార్యదర్శులు,



ఇంద్రమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు. సమావేశంలో అధికారులు గ్రామాభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని సూచించారు.





## న్యూ బీసీ కాలనీలో త్రాగునీటి సమస్యకు పరిష్కారం

**రాజంపేట జనవరి 28 (ప్రజాజ్యోతి)**

రాజంపేట మండల కేంద్రంలోని గ్రామ పరిధిలో న్యూ బీసీ కాలనీ 2వ వార్డ్‌లో త్రాగునీటి సమస్య ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెట్టడంతో గ్రామపంచాయతీ పాలకవర్గం స్పందించింది. బుధవారం నీళ్లు లేని కుటుంబాలకు నూతన నల్ల కలెక్షన్లు ఏర్పాటు చేసి సమస్యను కొంత మేరకు పరిష్కరించారు. అదేవిధంగా కాలనీలో పారిశుధ్య పనులు నిర్వహించి డ్రైనేజీ శుభ్రపరిచే పనులు, చెత్త తొలగింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్, సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్, ఉపసర్పంచ్ ఇమ్రాన్ అలీ, 2వ వార్డ్ సభ్యుడు గుర్రాల రాము, జీపీ సిబ్బంది సంతోష్ పాల్గొన్నారు.

## అన్ని గ్రామాల్లో జేపసీ ఏర్పాటు చేయాలి



**కామారెడ్డి (ఆర్ సి)బిక్కనూరు జనవరి 28 (ప్రజాజ్యోతి)**

భిక్కనూరు మండలంలోని 18 గ్రామ పంచాయతీల్లో జేఏసీ ఏర్పాటు చేయాలని న్యాయవాదులు పేర్కొనడం జరిగింది. రైతులు, ప్రజలు, యువకులు, మేధావుల చైతన్యంతో మండలంలో ఫార్మా కంపెనీల స్థాపనకై జరుగుతున్న కసరత్తుల్లో భాగంగా మండలంలోని ప్రతి గ్రామస్తులు ఏకమై జేఏసీని స్థాపించి ఫార్మా కంపెనీల ప్రయత్నాలని తిప్పి కొట్టాలని, కాలుష్యపు కోరల్లో గ్రామాలు బలి అవ్వకూడదని, మండలంలోని న్యాయవాదుల ఫోరం ప్రతినిధులు గజ్జల బిక్షపతి, నంద రమేష్, అతిమాముల శ్రీధర్ లు తెలిపారు.

## ఎం సి హెచ్ ను తనిఖీ చేసిన వరల్డ్ హెల్త్ టీం పర్వేజ్ సుల్తానా





**బాన్సువాడ ఆర్ సి జనవరి 28 (ప్రజా జ్యోతి)**

వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సెంట్రల్ టీమ్ డాక్టర్ పర్వేజ్ సుల్తానా ఆకస్మికంగా బాన్సువాడ ఎం సి హెచ్ హాస్పటల్ లో ఉన్న పిల్లల వార్డు ను, డి ఈ ఐ సి, ఎన్.ఆర్.సి ఎస్ ఎన్ సి యు కేంద్రములను తనిఖీ చేశారు. అనంతరం సంబధిత విభాగాల కు చెందిన అధికారులు ల తో సమావేశం నిర్వహించారు , పిల్లలకువచ్చే వ్యాధులు. గురించి తెలుసుకొని వారికి ప్రత్యేక చికిత్సల గురించి తగిన సూచనలు. సలహాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో సూపరింటెండ్ డాక్టర్ విజయభాస్కర్, ఆర్.ఎం.ఓ, సుజాత. డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రోహిత్. సిహెచ్ఓ దయానంద్. నర్సింగ్ సూపర్ ఇండెంట్. కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య



**రాజంపేట జనవరి 28 (ప్రజాజ్యోతి)**

రాజంపేట మండల పరిధిలోని తలమడ్ల గ్రామానికి చెందిన అవుసుల రాజేందర్ (56) కుటుంబ విషయాలపై జరిగిన గొడవల కారణంగా మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. తలమడ్ల గ్రామానికి చెందిన అవుసుల రామలక్ష్మి తన భర్త అవుసుల రాజేందర్ ఇటీవల కుటుంబ కలహాల కారణంగా తీవ్ర మానసిక ఒత్తిడికి లోనయ్యాడని, ఈ క్రమంలో తలమడ్ల గ్రామ శివారులోని కొచెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని రాజంపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. మృతునికి భార్యతో పాటు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# బీబీపేట లో మండల స్థాయి సమావేశం

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 28**

బీబీపేట మండల కేంద్రంలో బుధవారం మండల స్థాయి సమావేశాన్ని మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్ నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా తాగునీటి సరఫరా ఏర్పాట్లు, ప్రతి శుక్రవారం వాటరింగ్ డే, డ్రై డే గా పాటింపు, ప్రతి గ్రామంలో పారిశుధ్య నిర్వహణ, నర్సరీల పెంపకం, మరియు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తమ ఇళ్ళను తొందరగా నిర్మించుకునేల అధికారులు లబ్ధిదారులకు సూచించాలని తెలియచేశారు. అలాగే 2025 సి ఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు జనవరి 30,31 తేదీలలో మహాత్మ జ్యోతి బాపూలే పాఠశాలలో నిర్వహణపై చర్చించారు. సమావేశంలో అధికారులు గ్రామాభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి పూర్ణ



చంద్రోదయ కుమార్, మండల రెవెన్యూ అధికారి గంగా సాగర్, ఎం పి వో అబ్బా గౌడ్, ఎస్ ఐ కొండా విజయ్, యంఈవో అశోక్, మిషన్ భగీరథ ఏ ఈ రజిత మరియు మండల అధికారులు, మండల సర్పంచ్ లు, మండల సెక్రటరీలు పాల్గొన్నారు.

# అంగ రంగ వైభవంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ప్రథమ వార్షికోత్సవం





**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 28**

బీబీపేట మండల కేంద్రంలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాతా దేవాలయ ప్రథమ వార్షికోత్సవంఅంగ రంగ వైభవంగా బుధవారం రోజున శ్రీ నగరేశ్వర దేవాలయంలో జరిగింది. నగరేశ్వర దేవాలయంలో ప్రతిష్టించబడిన శ్రీ వాసవి మాతా కన్యకా పరమేశ్వరి అమ్మవారి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఉదయం కలుశాలతో మార్కండేయ మందిరం నుండి అమ్మవారి మందిరం వరకు ఆర్యవైశ్య సంఘ సభ్యులు సతీ సమేతంగా ఊరేగింపుగా ప్రధాన వీధుల గుండా బయలుదేరి శ్రీ వాసవి మాతాకు అభిషేకం చేయడం జరిగింది. తదనంతరం గురు వందనం,గోపూజ, గణపతి పూజ, పుణ్యాహ వాచనం,నవగ్రహ పూజ, యోగిని, క్షేత్రపాలక, సర్వతోభద్ర మంటపారాధన, ప్రధాన కలశ స్థాపన, ఆవాహిత దేవత పూజ, దేవాలయంలోని మూర్తులకు అభిషేకం, అర్చన జరిపించడం జరిగింది, అనంతరం అగ్ని ప్రతిష్టాపన, గణపతి హోమం, దేవి శ్రీ గాయత్రి హోమం, రుద్ర హోమం, పూర్ణాహుతి, అపబృదం, ఆశీర్వచనం తదుపరి తీర్థప్రసాదాల వితరణ చేయడం జరిగింది. అనంతరం మధ్యాహ్నం 1.00గం. దాదాపు 2000 మందికి అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఇట్టి కార్యక్రమమునకు కన్యకా పరమేశ్వరి అమ్మవారి అనుగ్రహంతో శ్రీ మాసాన్ పల్లి చంద్రకళ పెరమాశీడ్లు తన విశాల హృదయంతో శ్రీ నగేశ్వర దేవాలయంలో గల ధ్వజస్తంభమునకు ఇత్తడి తొడుగు నిర్మాణమునకు గాను 2 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది, అనంతరం వారికి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. మరియు నూతనంగా ఎన్నుకోబడిన బీబీపేట సర్పంచ్ ఏదుల సాత్విక సాయి లకు శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది.

ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ ఎదుల్ల సాత్విక సాయి, ఉప సర్పంచ్,చందుపట్ల ప్రశాంత్, వార్డు సభ్యులు, మరియు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మురికి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రెడ్డి శెట్టి శ్రీనివాస్, కోశాధికారి జెర్రీగల శ్రీనివాస్, బాశెట్టి నాగేశ్వర్, ఇల్లందుల ఆంజనేయులు, మరియు కార్యవర్గ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు మరియు గ్రామ పెద్దలు, పుర ప్రముఖులు, అధికారు లు, మండలంలోని గ్రామాల సర్పంచులు, వాసవి క్లబ్ సభ్యులందరూ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

# అల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్డి నిర్మాణానికి శ్రీకారం

**పిట్లం, జనవరి 28 (ప్రజా జ్యోతి):**

పిట్లం మండల కేంద్రంలోని అల్లాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మరుగుదొడ్డి నిర్మాణానికి గ్రామ సర్పంచ్ విజయ, పోచయ్య బుధవారం శుభారంభం చేశారు. పాఠశాల ఆవరణలో సంప్రదాయబద్ధంగా ముగ్గు వేసి నిర్మాణ పనులకు నాంది పలికారు.

పాఠశాలలో ఇప్పటివరకు సరైన మరుగుదొడ్డి సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయం తమ దృష్టికి రావడంతో గ్రామ పంచాయతీ ద్వారా స్పందించి ఈ నిర్మాణాన్ని చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. ప్రభుత్వ నిధులతో టాయిలెట్ నిర్మాణం చేపట్టి త్వరలోనే పూర్తి చేసి విద్యార్థుల వినియోగంలోకి తీసుకువస్తామని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా సర్పంచ్ విజయ,పోచయ్య మాట్లాడుతూ, పిల్లల ఆరోగ్యం, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాథమిక స్థాయిలోనే మౌలిక వసతులు కల్పిస్తే విద్యార్థులు నిర్భయంగా చదువుకునే అవకాశం ఉంటుందన్నారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాము మాట్లాడుతూ, మరుగుదొడ్డి నిర్మాణం పూర్తయితే విద్యార్థులకు, ముఖ్యంగా బాలికలకు ఎంతో ఉపశమనం కలుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి వివరాల ప్రకారం నిర్మాణ పనులు వేగవంతంగా చేపట్టి త్వరలోనే పూర్తి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోలన్ నాగేందర్‌రెడ్డి, వార్డు సభ్యులు పాపిరెడ్డి, మల్లేశం, రవి, భశేందర్‌రావు, ఏఈ సాయి తేజ, ఉపాధ్యాయులు బస్వరాజ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు సి.ఎం. కప్--25.26 మండల స్థాయి క్రీడా పోటీలు



**రాజంపేట జనవరి 28 (ప్రజాజ్యోతి)**

రాజంపేట మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఈ నెల 29, 30 తేదీలలో సి.ఎం. కప్--2025 మండల స్థాయి క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ క్రీడా పోటీల ప్రారంభోత్సవం గురువారం (29) ఉదయం 10.00 గంటలకు జరగనుంది. పోటీల్లో భాగంగా మొదటి రోజు గురువారం ఖో--ఖో, వాలీబాల్, చెస్ క్రీడా పోటీలు నిర్వహించనుండగా, రెండో రోజు శుక్రవారం కబడ్డీ, అథ్లెటిక్స్, యోగా, కరాటే, రిక్రియేషనల్ క్రీడలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ఇప్పటికే ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న క్రీడాకారులు తప్పనిసరిగా పోటీల్లో పాల్గొనేలా మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని కోరారు. సంబంధిత క్రీడల్లో పాల్గొనే ప్రతి టీమ్‌తో పాటు పంచాయితీ కార్యదర్శి తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. అలాగే, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు ఈ కార్యక్రమానికి హాజరై క్రీడాకారులను ప్రోత్సహించాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# ఇందిరమ్మ ఇళ్లు పరిశీలన



**రామారెడ్డి జనవరి 28 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇళ్లను బుధవారం ఎంపీడీవో నాగేశ్వర్, సెక్రటరీ, లబ్ధిదారులు నూతనంగా నిర్మిస్తున్న నిర్మాణాలను పర్యవేక్షించడం జరిగింది. ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిరుపేదల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు ప్రతి ఒక్క పేదవారికి సహకారం కావాలని వారి కళ నెరవేరలని పేదల కోసం కృషి చేస్తున్న పథకంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరు ఇందిరమ్మ ఇళ్ళను త్వరగా నిర్మించుకొని లబ్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుమ్మల రమేష్,చింతల రవీందర్, కారోబార్, శెట్పల్లి బైరయ్య,రామాగౌడ్, జి పి సిబ్బంది లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# నేతల్లారా జరపైలం

**-- నేతల్లారా ప్రజా ప్రయోజనాలను మరవద్దు**

**-- పార్టీల్లో పని చేసిన అనుభవం అవకాశాల్ని తెచ్చి పెడుతుందా?**

**-- అనుభవం కన్నా,నోట్ల కట్టలకే విలువ ఎక్కువ**

కామారెడ్డి (ఆర్ సి) జనవరి 28 (ప్రజాజ్యోతి)

కామారెడ్డి మున్సిపాలిటీలో ఫిబ్రవరి 11న జరగనున్న ఎన్నికలు. రాజకీయ అనుభవాన్ని నమ్ముకున్న నేతలు కొందరు. డబ్బే పరమావధిగా మరికొందరు. బంధాలు,బంధుత్వాలతో సానుభూతిపరులు మరికొందరు. ఏది ఎలా ఉన్నా నేతలు జాగ్రత్తగా ఉండాల్సిన సమయం ఇది. నమ్మిన వారే నట్టేట ముంచే కీలక ఘట్టం. నిన్ను నమ్మి అవకాశాన్ని ఇచ్చిన పార్టీని కుటుంబాన్ని, బంధుమిత్రులను, ప్రజలను మర్చిపోకుండా అభివృద్ధి పథంలో నడిపించాల్సిన సమయం ఇది. లేదు కాదు అని వక్రబుద్ధితో ఆలోచిస్తే ఓటర్లు కర్రు కాచి వాత పెడతారు తస్మాత్ జాగ్రత్త.



# కబ్జాలో ఉన్న స్థలాలకు పట్టాలు జారీ చేయాలి...



-తహశీల్దార్ కార్యాలయం ఎదుట గ్రామస్తుల ఆందోళన...

**నాగిరెడ్డిపేట్,జనవరి28(ప్రజాజ్యోతి):**
నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామ శివారులో గత కొన్ని ఏండ్లుగా కబ్జాలో ఉన్న స్థలాలకు పట్టాలని ఇవ్వాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.బుధవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామా శివారులోని 95/1 సర్వే నంబర్ లో గ్రామానికి చెందిన 60 మంది సుమారుగా 75 ఏళ్లుగా ఆ స్థలాల్లో పెంట కుప్పలు,గడ్డి వాములు వేసుకుంటున్నామని,అట్టి భూములకు పట్టా సర్టిఫికెట్లు జారీ చేయాలని కార్యాలయం ఎదుట బైఠాయించి ఆందోళన



చేపట్టారు.అట్టి భూముల్లో అక్కంపల్లి గ్రామ పంచాయతీ పాలక వర్గం నూతన భవన నిర్మాణానికి ప్రయత్నిస్తున్నారని,తమ ఆధీనంలో ఉన్న భూముల చుట్టు రాతి కడీలను అక్కంపల్లి గ్రామస్తులు తొలిగించారని పేర్కొన్నారు.తమ ఆధీనంలో ఉన్న భూములకు పట్టాలు సర్టిఫికెట్లు జారీ చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని తహశీల్దార్ రాజేశ్వర్‌కు అందజేశారు.ఈ విషయమై తహశీల్దార్ రాజేశ్వర్ స్పందించి విచారణ జరిపించి ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామని గ్రామస్తులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు కుమ్మరి సిద్దిరాములు,తుమ్మల రాజు,తుమ్మల పండరి, మాదాసు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# తాండూర్ గ్రామపంచాయతీలో విలీనం చేయాలని ఎంపీడీవో కు వినతి.



**నాగిరెడ్డిపేట్,జనవరి28(ప్రజాజ్యోతి):**
తాండూర్ గ్రామపంచాయతీలో విలీనం చేయాలని కోరుతు బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ కు అక్కంపల్లి గ్రామస్థులు వినతి పత్రం అందజేశారు.నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటులో భాగంగా తాండూర్ జీపీ పరిధిలో కొనసాగిన అక్కంపల్లి గ్రామం ప్రత్యేక గ్రామ పంచాయతీ గా ఏర్పాటు అయిందని,గతంలో తాండూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఉన్న 4, 5, 6, 7, వార్డులను విడదీసి అక్కంపల్లి గ్రామపంచాయతీలో విలీనం చేశారని,తద్వారా తమకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ,తమ వార్డులను అక్కంపల్లి గ్రామపంచాయతీ నుండి విడదీసి తాండూర్ గ్రామపంచాయతీలోనే విలీనం చేయాలని వినతిపత్రంలో కోరారు.

# అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు అడ్డంకులపై మాల మహానాడు నేతల ఆగ్రహం

## కోర్టుకు హాజరైన జాతీయ, జిల్లా నాయకులు

**నిజామాబాద్ రూరల్: జనవరి, 28 (ప్రజా జ్యోతి)**
గత ఏడాది ఏప్రిల్ 14, 2025 అంబేద్కర్ జయంతి సందర్భంగా నగరంలోని పూలాంగ్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నూతన భారీ కాంస్య విగ్రహ ఏర్పాటు కోసం భూమి పూజ నిర్వహించామని, ఆ కార్యక్రమానికి సంబంధించిన అంశంలో తమపై అక్రమ కేసులు నమోదు చేశారంటూ మాల మహానాడు నేతలు ఆవేదన వ్యక్తం చేశారు.
ఆ సమయంలో జాతీయ మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ గైని గంగారం ఆధ్వర్యంలో జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు సక్కి విజయ్ కుమార్, సక్కి ప్రభంజన్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుంకరి విజయ, నగర అధ్యక్షుడు సక్కి చంద్రశేఖర్ తదితరులు పాల్గొని, పూలాంగ్ చౌరస్తాలో ఉన్న చిన్న విగ్రహం స్థానంలో భారీ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని భూమి పూజ నిర్వహించినట్లు తెలిపారు.ఈ వ్యవహారానికి సంబంధించి స్థానిక దళిత నాయకుడు కోటేశ్వరరావు ఫిర్యాదు మేరకు తమపై నాలుగో టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా, బుధవారం (28-01-2026) తొలిసారిగా కోర్టుకు హాజరయ్యామని మాల మహానాడు నేతలు వెల్లడించారు. ఈ సందర్భంగా గైని గంగారం మాట్లాడుతూ.. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటును వ్యతిరేకించడం బాధాకరమని, అంబేద్కర్ ఆశయాలను జీర్ణించుకోలేని చర్యగా



అభివర్ణించారు.జిల్లా అధ్యక్షుడు సక్కి విజయ్ కుమార్ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన అంబేద్కర్ గారి విగ్రహాన్ని పూలాంగ్ చౌరస్తాలో భారీ కాంస్య రూపంలో నెలకొల్పాలన్నదే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. నోటీసులు, కేసులకు భయపడేది లేదని, అవసరమైతే హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసి అయినా అక్కడ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బేగరి శోభన్, కనకపురం రాజు తదితర మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైన రాజుకు సన్మానం.



**నాగిరెడ్డిపేట్,జనవరి28(ప్రజాజ్యోతి):**
దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను హాజరై తాండూర్ గ్రామానికి చేరుకున్న కమ్మరి రాజు బుధవారం గ్రామ సర్పంచ్ భూమా యాదాగౌడ్, పాలక వర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు.ప్రధాన మంత్రి శ్రమయోగి మందాన్ పథకంలో భాగంగా తెలంగాణ రాష్ట్రం నుండి 7 గురు ఎంపిక కాగా,ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఏకైక వ్యక్తి ఎంపిక చేయడంతో అది తాండూర్ గ్రామానికి చెందిన కమ్మరి రాజు ఎంపికవ్వడం గర్వించదగ్గ విషయమన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అభిషేక్,పంచాయితీ కార్యదర్శి తిరుపతి,పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ కర్నాటి యాదగిరి మార్గం అందరికీ ఆచరణీయం

## ఫిబ్రవరి 1న నిజామాబాద్‌లో ప్రథమ వర్ధంతి సభను జయప్రదం చేయాలి : వి. ప్రభాకర్

**నిజామాబాద్ రూరల్: జనవరి, 28 (ప్రజా జ్యోతి)**
ఆదర్శ కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ కర్నాటి యాదగిరి అనుసరించిన మార్గం నేటి తరానికి కూడా ఆచరణీయమని సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యుడు వి. ప్రభాకర్ పేర్కొన్నారు. ఫిబ్రవరి 1న నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కామ్రేడ్ కె. యాదగిరి ప్రథమ వర్ధంతి సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బుధవారం సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో వర్ధంతి సభకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ప్రభాకర్ మాట్లాడుతూ.. కామ్రేడ్ కర్నాటి యాదగిరి విప్లవోద్యమ అభివృద్ధికి అపారమైన సేవలందించారని తెలిపారు. ఉద్యమం కోసం ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలిపెట్టిన గొప్ప త్యాగశీలి అని కొనియాడారు.
జీవితాంతం విప్లవోద్యమ వ్యాప్తికే అంకితమై, నిస్వార్థంగా, నిజాయితీగా, నిరాడంబరంగా పనిచేసిన విప్లవ ధన్యజీవి కామ్రేడ్ కర్నాటి యాదగిరి అని అన్నారు. ముఖ్యంగా సిరికొండ మండల విప్లవోద్యమంతో ఆయనకు విడదీయలేని అనుబంధం ఉందని, తన విప్లవ జీవితం లోని సగ భాగాన్ని ఈ ప్రాంత ఉద్యమానికి అంకితం చేశారని గుర్తు చేశారు.



పోలీసుల చిత్రహింసలు, అరెస్టులు ఎదురైనా చలించని గుండె ధైర్యంతో ఉద్యమానికి కట్టుబడి నిలిచిన యోధుడని ప్రభాకర్ పేర్కొన్నారు. కామ్రేడ్ యాదగిరిని స్మరించుకోవడం అంటే ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమేనని, విప్లవోద్యమంలో కార్యదక్షులుగా మమేకమై పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు.
ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకుడు పి. రామకృష్ణ, జిల్లా నాయకుడు ఆర్. రమేష్, ఎస్. సురేష్, డివిజన్ నాయకులు ఆర్. దామోదర్, బి. బాబన్న, బి. కిషన్, ఎం. సాయి రెడ్డి, ఎం. లింబాద్రి, మండల నాయకులు పి. రమ, బి. కిశోర్, ఇ. రమేష్, జి. రాంజీ, జె. బాల్ రెడ్డి, జి. బాబురావు, పి. ఎల్లయ్య, జె. ఎర్రన్న, జె. రాజు, ఎస్. గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞాపనంది గ్రామ సంతలో చేపల తొక్కు అమ్మకాలు ప్రారంభం

**నిజామాబాద్ రూరల్: జనవరి, 28 (ప్రజాజ్యోతి)**సిరికొండ మండలంలోని న్యావనంది గ్రామ సతలో బుధవారం చేపల తొక్కు అమ్మకాలను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మామిడి కింది దీపా నరేందర్ ముఖ్యంగా పాల్గొని ప్రారంభోత్సవం నిర్వహించారు.
ఈ సందర్భంగా నర్సింగ్‌పల్లి గ్రామ సర్పంచ్ తెడ్డు సుగుణ రాజేశ్వర్, జగదాంబ తండా కాంగ్రెస్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి రవి, ఉప సర్పంచ్ కర్రోల్ల గంగాధర్తో పాటు కాంగ్రెస్ నాయకులు మామిడి కింది మహిపాల్, ముస్కిల్ నరేందర్, మామిడి కింది నర్సయ్య, బాలగంగాధర్, మధు, గుండ్ల ప్రభాకర్ తదితరులు పాల్గొని కార్యక్రమానికి మద్దతు తెలిపారు.
చేపల తొక్కు అమ్మకాల ప్రారంభంతో గ్రామంలో వాణిజ్య చలనం పెరుగుతుందని, ప్రజలకు నాణ్యమైన చేపలు అందుబాటులోకి వస్తాయని నిర్వాహకులు తెలిపారు.

